

కొలనూర్‌లో సాగు చేసిన బంతి పూల తోటలో చిన్నారి

# సిరుల బంతి

- పండుగ పూట కాసులు కురిపిస్తున్న పూదోటలు
- లాభాలు గడిస్తున్న యువ రైతులు

ఓదెల, డిసెంబర్ 1: వారంతా యువరైతులు..సాధారణ రైతుల్లా కాకుండా మూస సాగుకు స్వస్తి చెప్పి సిరులు కురిపించే బంతిపూల సాగుపై దృష్టి పెట్టారు. పండుగలకు దిగుబడి చేతి కందేలా ప్రయోగాత్మకంగా పూదోటలను వేస్తున్నారు. ఇదే కోవలో కొలనూర్‌కు చెందిన యువ రైతు కొల్లూరి రాయమల్లు సర్కారు అందిస్తున్న ప్రోత్సాహంతో ముందుకెళ్తూ విరివిగా లాభాలు గడిస్తున్నాడు. సంప్రదాయ పంటలతో ఆశించిన మేర గిట్టుబాటు కాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కొల్లూరి రాయమల్లు ట్రాన్స్‌కో ఉద్యోగి. ఆయనకు నాలుగెకరాల పంట భూమి ఉన్నది. ఆయనకు చిన్నప్పటి నుంచే వ్యవసాయం అంటే మక్కువ ఎక్కువ. అటూ ఉద్యోగం చేస్తూనే సేద్యంలోనూ రాణిస్తున్నాడు. మూడున్నర ఎకరాల్లో వరితో పాటు తీరొక్క పంటలు వేశాడు. 20 గుంటల్లో ఆగస్టులో బంతి పూలు తోటను సాగు చేశాడు. ఇందుకు రూ. 32 వేలు పెట్టుబడి పెట్టాడు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ, అయ్యప్ప దీక్షల సమయంలో చేతికి అందనుండగా రూ. లక్ష మేర సంపాదిస్తానని చెబుతున్నాడు. చుట్టు పక్కల గ్రామాల్లోని పలువురు యువకులు ఫొటోషూట్ కోసం తన తోటల్లోకి రావడం ఆనందంగా ఉందని పేర్కొంటున్నాడు.

### గిరాకీ ఉంటుందనే బంతి పూలు సాగు..

రైతులందరం ఒకే రకమైన వరి పంట సాగు చేస్తే మార్కెట్లో ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో వానకాలంలోనే పంటల మార్పిడి చేసిన. మార్కెట్లో మంచి గిరాకీ ఉండే బంతి పూల తోటను ఎంచుకుని సాగు చేసిన, మంచి ఫలితాలు ఉన్నాయి. పంటల మార్పిడి వలన భూమికి కూడా మంచిదే. అందుకే నేను వరి, పూలు, కూరగాయలు, మిర్చి వంటి వివిధ రకాల పంటలను వేసిన. సక్సెస్ అవుతున్న. సంతోషంగా ఉంది. ప్రభుత్వం సైతం సబ్సిడీపై డ్రిప్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నది.

**- కొల్లూరి రాయమల్లు, రైతు దంపతులు, కొలనూర్ (ఓదెల)**



# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్

- ఎస్ఆర్ఆర్ కళాశాలలో పటిష్ఠ భద్రత

కరీంనగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల ముగిసిన తర్వాత ఈవీఎం బాక్స్‌లు భద్రపర్చిన ఎస్ఆర్ఆర్ కళాశాలలోని ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను కరీంనగర్ కలెక్టర్ పమేల సత్పతి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు కూడా ఆమె వెంట వచ్చి స్ట్రాంగ్ రూంలకు వేసిన తాళాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భద్రతను కూడా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కాగా కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను గురువారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఎస్ఆర్ఎస్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలకు తరలించారు. మూడంచెల పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు. రేపు (ఈనెల 3న)ఓట్ల లెక్కింపు వరకు ఈ భద్రత కొనసాగుతుంది. కలెక్టర్ వెంట కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్ తదితరులు ఉన్నారు.



ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద కాపలా కాస్తున్న భద్రతా బలగాలు



ఎస్ఆర్ఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూంను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు

# పోలింగ్ @75.31%

- ఓటు హక్కు వినియోగించుకున్న 7,97,720 మంది
- అత్యధికంగా 4,06,438 మంది మహిళలు
- పురుషులు 3, 91, 254 మంది
- మానకొండూర్‌లో అత్యధికంగా 83.21 శాతం నమోదు

**కరీంనగర్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 75.31 శాతం పోలింగ్ నమోదైంది. గురువారం రాత్రి వరకు కొన్ని చోట్ల పోలింగ్ జరగడంతో వీటి వివరాలను శుక్రవారం అధికారులు విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 5,21,598 మంది పురుషులు, 5,37,559 మంది మహిళలు, 58 మంది ఇతరుల చొప్పన 10,59,215 ఓటు హక్కు కలిగి ఉండగా, ఇందులో 3,91,254 మంది పురుషులు, 4,06,438 మంది మహిళలు, 28 మంది ఇతరుల చొప్పన 7,97,720 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషుల కంటే మహిళలు ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గాల వారీగా చూస్తే మానకొండూర్‌లో అత్యధికంగా 83.21 శాతం మంది ఓటు వేశారు.**

కరీంనగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో 75.31 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే.

కరీంనగర్‌లో 1,77,893 మంది పురుషుల్లో 1,12,025 మంది, 1,77,117 మంది మహిళల్లో 1,12,458, 44 మంది ఇతరుల్లో 21 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా చూస్తే 3,55,054 మందిలో 2,24,504 మంది ఓటు వేశారు. మొత్తంగా 63.23 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గంలో మహిళలు 63.49 శాతం, పురుషులు 62.97 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

చొప్పదండిలో 1,13,050 మంది పురుషుల్లో 85,538 మంది, 1,19,933 మంది మహిళల్లో 95,655, ఏడుగురు ఇతరుల్లో ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా చూస్తే 2,32,990 మందిలో 1,81,194 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా, మొత్తంగా 77.77 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గంలో మహిళలు అత్యధికంగా 79.75 శాతం ఓట్లు వేయగా, పురుషులు 75.66 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మానకొండూర్‌లో 1,08,846 మంది పురుషుల్లో 91,497 మంది, 1,12,766 మంది మహిళల్లో 92,915, ఇతరులు ఒకరు ఉండగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా చూస్తే 2,21,613 మందిలో 1,84,413 మంది ఓటు వేశారు. కాగా, మొత్తంగా 83.21 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గంలో మహిళలు 82.40 శాతం, పురుషులు 84.06 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

హుజూరాబాద్‌లో 1,21,809 మంది పురుషుల్లో 1,21,194 మంది, 1,27,743 మంది మహిళల్లో 1,05,410, ఐదుగురు ఇతరుల్లో ఒకరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా చూస్తే 2,49,558 మందిలో 2,07,609 మంది ఓటు వేశారు. కాగా, మొత్తంగా 83.19 శాతం పోలింగ్ నమోదైంది. ఈ నియోజకవర్గంలో మహిళలు 82.51 శాతం, పురుషులు 83.89 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారు.



కరీంనగర్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు(ఫైల్)

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE AT KARIMNAGAR**
**I.A.No. 322 of 2023 IN O.S.No. 303 of 2012**
Between:
**Rapolu Ramadevi** ...Petitioners/Plaintiff
And
**Veeramalla Sharathbabau & others** ...respondents/defendants
R6
To,
**Bollam Srilatha @ Gandrathi Srilatha w/o Gandrathi Raju,** age 29 years, Occ: house wife, R/o H.No. 8-38/1, Regonda village of Chigurumamidi mdl, Karimnagar district.

Whereas the petitioner/plaintiff has filed a petition under order 1 rule 10 of C.P.C against you but notices were sent several times but returned as unnerved. The above case is posted 08-12-2023 for your appearance and counter if any.

Therefore take notice that you should present before the above said court on 08-12-2023 at 10.30 a.m either personally or through pleader for reply and hearing other wise, the case will be heard and determined exparte.

**// BY ORDER OF THE COURT //**
Sd/- **ERRAM RAJA REDDY,** Advocate
# 10-3-322/2, Mahashakthipura, Vidyanagar, Karimnagar. Cell: 98492 59071

# ఆ 'పాత' మధురం

- గత స్మృతులు నేటికి పదిలం
- సవారీ కచ్చురం, సంధ్యాదీపం, గాజా తదితర సామగ్రిని దాచుకున్న పలువురు

ఓదెల, డిసెంబర్ 1: అధునాతన జీవనవిధానంలోనూ కొందరూ పాత గురుతులను పదిలంగా దాచి భవిష్యత్ తరాలకు మరుపురాని జ్ఞాపకాలను అందిస్తున్నారు. తమ పూర్వీకులు వాడిన వస్తువులను ఇంట్లోనే పదిలంగా ఉంచుకుంటున్నారు. ఇదేకోవలో ఓదెల మండలం అబ్బిడిపల్లికి చెందిన గెల్లు వీరమల్లు అనే రైతు, కనగర్తిలో ఎంపీటీసీ ఆరెల్లి సరోజన ఇండ్లల్లో నేటికి సవారీ కచ్చురాన్ని భద్రంగా కాపాడుతున్నారు. ఇంటికి వచ్చిన వారు ఈ బండిని ఆశ్చర్యంగా చూస్తున్నారు. కొలనూర్‌కు చెందిన గీట్ల రాఘవరెడ్డి అనే రైతు పురాతన సవారీ కచ్చురంను మరమ్మత్తు చేయించి రోజు దీనిపైనే వ్యవసాయ పనుల వెళ్తున్నారు. దీనిని చూసిన వృద్దులు తమ చిన్ననాటి గత స్మృతులను నెమరు వేసుకుంటుండగా, ప్రస్తుత పిల్లలకు మా చిన్న వయస్సులో ఇవే కార్లని చూపించడం కన్పిస్తుంది. అలాగే అబ్బిడిపల్లిలో వెనకటి రోజుల్లో నీటిని నిల్వ చేసుకోవడానికి కుమ్మరులు మట్టితో తయారు చేసిన 'గాజా'లను వినియోగిస్తుండే వారు. దానిని పగలకుండా జింకిరి సదయ్య తన ఇంట్లో నేటికి నీటిని అందులోనే నిల్వ చేసుకుంటుండడం కనిపించింది. కనగర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి మొండయ్యగౌడ్ ఇంట్లో 'సంధ్యాదీపం' నేటికి రోజు వెలిగిస్తున్నారు. ఇలా కొందరు తమ వారు వారసత్వంగా ఇచ్చిన వస్తువులను పదిల పరుచుకుంటున్నారు.



అబ్బిడిపల్లిలో ఇంట్లో రేకుల షెడ్ లో దాచిపెట్టుకున్న 'సవారీ కచ్చురం'

